## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# నిరంతర వార్తా ప్రవాహం జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:251 | శనివారం ఏప్రిల్ 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. పేజి 2లో ▶

మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ




# మహిళలకు రూ.3వేలు,

## ఆరు నెలల్లో యూసీసీ అమలు

# బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. పేజి 2లో ▶



## అలా వ్యాజ్యాలు వేసే కంటే..
## మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు


2లో..

- వృత్తిపై శ్రద్ధ పెట్టండి: వరుసగా 25 పిల్స్ దాఖలు చేసిన న్యాయవాది సచిన్ గుప్తాపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టులో వ్యాజ్యాలు వేసే కంటే ముందు తన వృత్తిపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికింది.
- ముందుగా అధికారులను కలవండి: ఏదైనా సమస్య ఉన్నప్పుడు నేరుగా కోర్టుకు రాకుండా, తొలుత సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేసింది. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతేనే కోర్టును ఆశ్రయించాలని సూచించింది.

## ట్రంప్ చెప్పినా..

### లెబనాన్‌పై వెనక్కి తగ్గని ఇజ్రాయెల్!



లెబనాన్‌పై దాడులను ఆపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రెండు పట్టణాలపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు జరిపాయని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని లెబనాన్ ఆరోపించింది. అందుకే హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు జరిపినట్లు పేర్కొంది. అయితే, లెబనాన్‌లో దాడులు ఆపకపోతే అమెరికాతో జరిపే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. పేజి 2లో ▶

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి


2లో..

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం క్యాబినెట్ భేటీ జరిగింది.

# తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్ఠానం
- రేవంత్ చెప్పు చేతల్లో పిసిసి బంధీ
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- మీడియాతో జీవన్ రెడ్డి వెల్లడి


2లో..

## జగన్ అంటే బొత్సకు

### భయంతో కూడిన బాధ: పయ్యావుల



- మొసలి కన్నీరు: రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసింది వైకాపా ప్రభుత్వమేనని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు సీమపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమని పయ్యావుల మండిపడ్డారు.

2లో..

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం..
## ప్రధానికి ఆహ్వానం


2లో..

## సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

హైదరాబాద్: సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ- ఐఐటీ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర గిరిజన వర్సిటీని తొలుత మహబూబ్‌నగర్‌లో పెట్టాలనుకున్నామని, కానీ, కేంద్రం ములుగులోనే గిరిజన వర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు.


2లో..

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

- అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు
- ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా
- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు
- పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి
- అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి


2లో..

## గెలవలేని యుద్ధాల్లో అమెరికాకు తీరని దాహం!

జంతువులనూ మనుషులనూ వేరుచేసేది మౌలికంగా భాషేనని మనందరమూ అనుకుంటాం. గతం, వర్తమానం, భవిష్యత్తుల గురించి ఆలోచించుకుని మంచికో చెడుకో అడుగులు వేసే సామర్థ్యం మనుషులకు మాత్రమే ఉందని ఆధునిక విజ్ఞానం మనకు నేర్పింది. ఆ సామర్థ్యాన్ని సాధ్యంచేసింది భాషేనని అనేక విధాలా నిరూపణ అయ్యింది. మన ఆలోచనలన్నీ భాష ద్వారానే సాగుతాయి. సంస్కృతిలోని మంచిచెడులూ భాష ద్వారానే వ్యక్తం అవుతాయి. మనం వాడే పదాలు, వాక్యాలు మనం ఏమిటో తెలుపుతాయి. మనం ఎంతటి క్రూరులమో, దయాపరులమో మనం వాడే భాష ద్వారానే వెల్లడవుతుంది. దీనికి ఎవరూ మినహాయింపుకాదు. అమెరికా అధ్యక్షుడైనా, ఆటవికుడైనా ఈ నియమం నుంచి తప్పించుకోలేరు. ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేశారు. ఎన్నడో గతించిన రాతియుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతాననీ చాలాసార్లు భయపెట్టారు. అత్యంత ఆధునాతన దేశానికి అధ్యక్షుడైన వ్యక్తి నుంచి ఇట్లాంటి భాష ఎట్లా వచ్చింది?

గతంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కంటికి కన్ను.. పంటికి పన్ను అనే రీతిలో యుద్ధదారుణాలెన్నో చరిత్ర నిండా నమోదయ్యాయి. ఆ రక్తసిక్త, అమానవీయ చరిత్రను దాటి సమాజం చాలా ముందుకూ వచ్చింది. రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకునే వర్గాన్నీ, దాని అదుపాజ్ఞల్లో ఉండే విశాల ప్రజానీకాన్ని వేరుచేసి చూసే విజ్ఞతనూ మనం ఎంతోకొంత సంపాదించుకున్నాం. కక్షలుంటే, ప్రతీకారాలుంటే రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకున్న వాళ్లమీదే గురిపెట్టాలి కానీ సామాన్య ప్రజానీకాన్ని వాటికి బలిచేయకూడదనే యుద్ధనీతులను మనం అభివృద్ధి చేసుకున్నాం. అందుకే 'నాగరికతలను అంతం చేస్తాం... ఒక దేశం మొత్తాన్ని రాతియుగానికి తీసుకెళతాం' అనే ప్రకటనలను హర్షించలేని పరిస్థితిలో మనం ఉన్నాం. యూదులను సమూలంగా నాశనం చేస్తామని ఒకనాడు హిట్లర్ చేసిన ప్రకటన ఆధునిక యుగంలో క్రూరత్వానికీ, అనాగరికతకూ, అమానవీయానికీ ప్రతీకగా నిలిచిపోయింది. హిట్లర్ దృష్టిలో యూదు పెట్టుబడిదారులు తప్పుచేశారు. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోవటానికీ, ఆ తర్వాత ఆర్థిక సంక్షోభం తలెత్తటానికీ వారే కారణమని ఆరోపించాడు. మరో ప్రపంచ యుద్ధమంటూ వస్తే యూదు జాతే దానికి కారణమవుతుందనీ అందుకది తన అస్తిత్వాన్ని మూల్యంగా చెల్లించుకోవాలని హిట్లర్ చేసిన ప్రకటన ఎంతో హేయమైందిగా ఇప్పటికీ భావిస్తాం. కారణాలు ఏవైనా హిట్లరే రెండో ప్రపంచ యుద్ధాన్ని ఆరంభించి యూదులను ఊచకోతకోశారు.

ఇరాన్ పాలకవర్గం మీద ట్రంప్‌కూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉండొచ్చు. తామనుకున్న రీతిలో ఇరాన్ పాలకవర్గం వ్యవహరిస్తూ ఉండకపోవచ్చు. అక్కడి మతప్రేరిత పాలనా పద్ధతులు వారిద్దరికీ నచ్చకపోవచ్చు. అక్కడి ప్రభుత్వాన్ని ఉంచాలా తుంచాలా అన్నది ఆ పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలి. ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదు. ఆధునిక రాజనీతి చెప్పేదీ అదే! ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే వినాశనం చేస్తామంటూ ట్రంప్ పదేపదే చేస్తోన్న హెచ్చరికలు ఆనాటి హిట్లర్ ప్రకటననే గుర్తుకు తెస్తున్నాయి. ఎవరూ తోసిపుచ్చలేని కొన్ని సహజసిద్ధ హక్కులతో ప్రజలందరూ జన్మిస్తారనీ వాటిని ఏ రాజ్యమూ ఉపేక్షించలేదనీ, కాలరాయలేదనీ చెప్పటమే పరమోద్దేశంగా అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను రూపొందించారు. జీవించే హక్కు, స్వేచ్ఛగా బతికే హక్కు, సంతోషం కోసం ప్రయత్నించే హక్కు.. ప్రజలందరికీ ఉంటాయని ఘనంగా వ్యక్తంచేసిన ఆ ప్రకటన వెలుగులో ట్రంప్ వ్యాఖ్యలనూ, హెచ్చరికలనూ చూస్తే ఈనాటి అమెరికా ఏ స్థాయికి చేరుకుంటోందో స్పష్టంగానే తెలుస్తుంది.

నాగరికత అంతం గురించి ట్రంప్ నోటివెంట అంత యధాలాపంగా మాటలు రావటాన్ని భాషా ప్రయోగంలో వాచాలత్వంగానూ భావించలేం. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడూ ట్రంప్‌లాగా సొంతంగా పెట్టుకున్న ప్రసారసాధనాల్లో వాచాలత్వానికి నిదర్శనం అనిపించేలా వ్యాఖ్యలూ, విమర్శలూ చేయలేదు. కానీ ట్రంప్ వాచాలత్వాల వెనుక నిలకడలేని తనమే ఉంటుందని మనం సరిపెట్టుకోలేం. వాచాలత్వాలు, నోటిదురుసులు వెనుక శతాబ్దాల చరిత్ర దాగి ఉంటుంది. స్థానిక నాగరికతల విధ్వంసాల పునాదిపైనే అమెరికాలో యూరోపియన్ల ఆధిపత్యం మొదలైంది. భారత్‌కు సముద్రమార్గాన్ని కనుక్కోటానికి చేసిన ప్రయత్నాల్లో భాగంగా యాదృచ్ఛికంగా అమెరికా ఖండానికి చేరుకున్న యూరపు నావికులూ, సాహసగాళ్లూ అక్కడ నయానా, భయానా కాలక్రమంలో అనేక సంస్కృతులనూ, నాగరికతలనూ ధ్వంసం చేశారు. అక్కడి ప్రజలు ఎన్నడూ చూడని రోగాలనూ రొష్టులనూ వ్యాపింపచేసి నాగరికతలే కూలిపోవటానికి కారణమయ్యారు. యూరపు వాతావరణంలో ఉండే వైరస్‌లూ, సూక్ష్మక్రిములూ అమెరికా ఖండంలో ఒకప్పుడు లేవు. అందుకే అక్కడి ప్రజల్లో వాటికి వ్యతిరేకంగా రోగనిరోధక శక్తీ అభివృద్ధి కాలేదు. మనుషులకు వచ్చే వ్యాధులకు మూలాలు చాలా వరకూ జంతువుల్లో ఉంటాయి. ఆ జంతువులను ఉపయోగించుకునే ప్రజలకు వాటి ద్వారా సంక్రమించే రోగాలకు తట్టుకునే నిరోధక శక్తి కాలక్రమంలో పెరుగుతుంది. యూరపు, ఆసియా, ఆఫ్రికా (పాతప్రపంచం)ల్లో

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

"ఈ ఏడాది ప్రధాని మోదీ గిరిజన వర్సిటీ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. రెండు కేంద్ర సంస్థలు ఈ వర్సిటీకి సహకారం అందిస్తాయి. సమ్మక్క-సారలమ్మ యూనివర్సిటీ భవిష్యత్‌లో గొప్ప అభివృద్ధి సాధిస్తుంది. గిరిజనులకు కావాల్సిన ఆధునిక సాంకేతికతను అందిస్తుంది. అబిడ్స్‌లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం ఎంతో కృషి చేస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్రం రూ.24వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## జగన్ అంటే బొత్సకు భయంతో కూడిన బాధ: పయ్యావుల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాయలసీమ పేరును వైకాపా రాజకీయం కోసమే వాడుకుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టును చంపేసిన వైకాపా నాయకులు.. మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమన్నారు. వైకాపా హయాంలో ఆగిన ప్రాజెక్టును తామెలా ఆపగలమని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాటలను వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టును ఆపింది తామేనన్న బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాటలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మరోవైపు జగన్ నైజం చూసి.. బొత్సకు భయంతో కూడిన బాధ వచ్చిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. బొత్స అన్న మాటలు గుర్తు చేయడం అచ్చెన్నాయుడి తప్పా అని ప్రశ్నించారు. వైఎస్ మరణం, బాబాయ్ వివేకా హత్యలో అంతిమ లబ్ధిదారు జగన్ కాదా? అని వ్యాఖ్యానించారు.

## తిరోగమనంలో కాంగ్రెస్ పార్టీ

మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లు సీఎం నడుచుకునేవారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే పీసీసీ అమలు చేస్తోందని అన్నారు. కేసీఆర్‌తో దాదాపు 5 గంటలపాటు జీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన విషయంలో పీసీసీ తప్పు చేసి.. ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు. నాకు 14 సార్లు బీ ఫామ్ ఇచ్చారంటే.. అది నా సమర్థతతోనే. కాంగ్రెస్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైంది. త్వరలో జగిత్యాలలో సభపెట్టి బీఆర్ఎస్‌లో చేరతానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కడిగిపారేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని పేర్కొన్న ఆయన మోసపూరిత కాంగ్రెస్ పోవాలని, కేసీఆర్ మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తిరోగమనంలో పయనిస్తోందని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో భేటీ అయిన జీవన్ రెడ్డి ఏప్రిల్ 20న పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. కొన్నాళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలత చెందాను. అందుకే.. బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి పని చేయాలనుకుంటున్నా. నేను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదు. రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది?' అని జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు.మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు.

## మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

మొదటి పేజీ తరువాయి



ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. ' ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్ధాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డల్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం. అమరావతికి పూర్తి మద్దతిస్తున్నాం. నన్ను కూటమికి దత్తపుత్రిక అంటున్నారు. పచ్చకామెర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా ఉంటుందట. జగన్ మాత్రం భాజపాకి దత్తపుత్రుడు. ఆయన మోదీతో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. వీళ్లు అలా చేశారు కాబట్టి.. అందరూ అలాగే ఉంటారనుకోవడం పొరపాటు. మేం వైఎస్సార్ ఐడియాలజీకి నిజమైన వారసులం. వైఎస్సార్ పేరు వాడుకునే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తన కన్నతల్లి వైఎస్ విజయమ్మకు శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గతంలో నిండు అసెంబ్లీలో తన తల్లి వైఎస్ విజయమ్మను బొత్స సత్యనారాయణ అవమానించారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని నాడు చులకన చేసి మాట్లాడి.. విజయమ్మను నిండు సభలో ఆయన కంటతడి పెట్టించారని చెప్పారు. ఆ తర్వాత విజయమ్మ ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారని వైఎస్ షర్మిల గుర్తు చేసుకున్నారు. అమ్మను ఇంతగా బాధపెట్టిన బొత్స సత్యనారాయణకు ఇలా జరగాల్సిందేనని పేర్కొన్నారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువే అని అన్నారు. శుక్రవారం అనంతపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ సీపీఐ పాదయాత్ర చేపట్టింది. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ పాదయాత్రలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పాల్గొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఏనాడూ అక్రమ పొత్తు పెట్టుకునే పరిస్థితి తమకు లేదని కుండ బద్దలు కొట్టారు. తమది కాంగ్రెస్ పార్టీ అని.. ఇది వైఎస్ఆర్ లెగసీతో ఉన్న పార్టీ అని గుర్తు చేశారు. వైఎస్ఆర్ ఐడియాలజీతోపాటు ఆయన లెగసీని తాము మోస్తున్నామన్నారు. మీలాగ మత పిచ్చి బీజేపీకి మద్దతు ఇస్తున్న వాళ్లం తాము కాదని చెప్పారు. వైఎస్ఆర్ ఐడియాలజీకి నిజమైన వారసులం తామేనని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు.. 9.62 లక్షల ఉద్యోగాలు: పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు.

విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం.

సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ (ఓశాట్) సౌకర్యం.

సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపు

ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవం.. ప్రధానికి ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: విజయనగరం జిల్లాలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ప్రధాని మోదీకి ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికినట్లు సమాచారం. జులై 5 లేదా 8, ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమయం ఇవ్వాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. విమానాశ్రయ నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని జీఎంఆర్ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు తెలుస్తోంది. జూన్ 30 లోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఇప్పటికే కేంద్రం నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.

మరోవైపు ఆనందపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ అలైన్‌మెంట్ ఖరారు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రానున్న 45 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయనున్నట్లు సమాచారం. భోగాపురం విమానాశ్రయ అనుసంధానం కోసం విశాఖ నుంచి డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. గతంలో మెట్రో కోసం రూపొందించిన డీపీఆర్‌లో సవరణలు చేసి.. కేంద్రానికి రైట్స్ సంస్థ పంపినట్లు సమాచారం. విమానాశ్రయ అనుసంధాన రోడ్లకు అవసరమైన రక్షణ, అటవీ వన్యప్రాణి శాఖల నుంచి అనుమతుల కోసం ప్రతిపాదనలను రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపింది. బీచ్ రోడ్డును 16వ జాతీయ రహదారికి లింక్ చేసేందుకు అలైన్‌మెంట్ పూర్తి కావడంతో అధికారులు డీపీఆర్‌పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటుకు అవసరమైన ఇమిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. బోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ' ఏవియేషన్ గేట్‌వే'గా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

## మహిళలకు రూ.3వేలు, ఆరు నెలల్లో యూసీసీ అమలు: బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో

మొదటి పేజీ తరువాయి

తాము అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లోని అన్నివర్గాలను నిరాశ నుంచి బయటపడేస్తామన్నారు. పంట నష్టాల కారణంగా సతమతమవుతున్న రైతులు, నిరుద్యోగ యువత, భయంతో జీవిస్తున్న మహిళలకు కొత్త దారి చూపిస్తామన్నారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

బెంగాల్‌లో చొరబాటుదారులపై జీరో టోలరెన్స్

ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు

ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు

ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు

స్వయంఉపాధి అవకాశాలు

నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు

మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఆర్థిక సాయం

మహిళల కోసం ప్రత్యేక పోలీస్ బెటాలియన్లు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

## అలా వ్యాజ్యాలు వేసే కంటే.. మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి: సుప్రీం కోర్టు

మొదటి పేజీ తరువాయి

దేశంలోని పలు అంశాలపై 25 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన ఓ న్యాయవాదిపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. కోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేయడం కంటే తొలుత సంబంధిత అధికారులను సంప్రదించాలని సర్వోన్నత న్యాయస్థానం పిటిషనర్‌కు సలహా ఇచ్చింది.

"మీరు మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి. కోర్టులో పిల్ దాఖలు చేయడానికంటే ముందే సంబంధిత అధికారులను సంప్రదించండి. పిల్ వేయదలచుకున్న పిటిషనర్‌కు అవి ఎలా పరిష్కారించాలో అంచనా వేయగలిగే శక్తి కూడా ఉండాలి. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అప్పుడు కోర్టును ఆశ్రయించాలి" అని పిటిషనర్ సచిన్ గుప్తాకు ధర్మాసనం సూచించింది. విచారణ చేయాల్సి ఉన్న వ్యాజ్యాలను ఉపసంహరించుకొనేందుకు పిటిషనర్‌కు అనుమతినిచ్చింది.

స్నానానికి వాడే సబ్బులో బ్యాక్టీరియాను మాత్రమే చంపే రసాయనాలు వాడాలని, శరీరానికి హాని కలిగించేవి వాడొద్దంటూ ఆదేశాలు జారీచేయాలని కోరడంతో పాటు పలు అంశాలపై సచిన్ గుప్తా వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటి విచారణ నేపథ్యంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "ఇవన్నీ మీరు అర్ధరాత్రి నిద్రలో లేచి రాశారా?" అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పిటిషనర్ దాఖలు చేసిన మరో ఐదు అనవసర పిల్స్‌ని సైతం కొట్టి వేశారు. నిజంగా ప్రజలకు ఉపయోగపడే అంశాలపై వ్యాజ్యాలు వేసినప్పుడు వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు ముందు ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు.

## ట్రంప్ చెప్పినా.. లెబనాన్‌పై వెనక్కి తగ్గని ఇజ్రాయెల్!

మొదటి పేజీ తరువాయి

ఇజ్రాయెల్‌లోని మిస్గావ్ ఆమ్ ప్రాంతంలో రాకెట్ దాడులు చేశామని, తమ ప్రజలను రక్షించుకోవడంలో భాగంగానే ఈ ప్రతీకార చర్యలకు దిగినట్లు హెజ్‌బొల్లా ఓ ప్రకటనలో పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తోన్న ఇజ్రాయెల్.. లెబనాన్ గ్రామాలపై దాడులు చేస్తుండటం వల్లే తాము ఈ విధంగా ప్రతిస్పందించాల్సి వస్తోందని తెలిపింది. మరోవైపు, రెండు వారాల పాటు కాల్పుల విరమణకు సంబంధించి అమెరికాతో జరిగే చర్చల్లో లెబనాన్ అంశం కూడా ఉందని ఇరాన్ చెబుతోంది. అయినప్పటికీ, ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు జరుపుతోంది. ఇటీవల కేవలం పది నిమిషాల్లోనే 100 లక్ష్యాలపై దాడులు చేసినట్లు సమాచారం.

**మాజీ విదేశాంగ మంత్రి మృతి**

ఇరాన్‌లో ఇటీవల జరిగిన వైమానిక దాడుల్లో గాయపడిన ఆ దేశ మాజీ విదేశాంగశాఖ మంత్రి కమాల్ ఖరాజీ మృతి చెందినట్లు టెహ్రాన్ మీడియా పేర్కొంది. ఇరాన్ సంస్కరణవాది, అధ్యక్షుడు మొహమ్మద్ ఖతామీ హయాంలో ఖరాజీ విదేశాంగ మంత్రిగా.. సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి విదేశీ వ్యవహారాల సలహాదారుడిగా పనిచేశారు. అణుబాంబు తయారు చేసే సాంకేతిక సామర్థ్యం ఇరాన్‌కు ఉందంటూ 2022లో సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, దీన్ని రూపొందించడంపై ఇరాన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని అప్పట్లో ఆయన పేర్కొన్నారు.

# డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవల మెరుగుదల

- అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- 11,650కు పారదర్శక టెండర్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు.
- త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.
- సిబ్బంది సంక్షేమం, వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం త్వరలో.
- అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క )

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయమైన కొమ్ము నృత్యంతో స్వాగతం పలికిన అనంతరం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి, అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, పిల్లలకు అర్థమయ్యే విధంగా రూపొందించిన విద్యా నమూనాలను పరిశీలించారు.

అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. "బేటీ బచావో" పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత, వేగం పెరుగుతాయని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఓపెన్ టెండర్ విధానంలో కొనుగోలు చేపట్టగా ప్రారంభంలో సుమారు ?14,000 వరకు ధరలు వచ్చినప్పటికీ పలు దఫాల టెండర్ ప్రక్రియ అనంతరం ఒక్కో ఫోన్‌ను ?11,650కు పొందగలిగామని తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం ?9,000కు ఫోన్లు కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం చేపట్టిన పారదర్శక విధానంపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, భద్రాద్రి కొత్తగూడెం వంటి జిల్లాల్లో అంగన్‌వాడీలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 12 వేల భవనాలు మంజూరు చేయడం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇప్పటివరకు సుమారు ?8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవో విడుదలకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం ?2,800 మాత్రమే అందిస్తోందని, మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో నిపుణులు, అంగన్‌వాడీ టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చర్యలపై మేధోమథనం నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి అంగన్‌వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్‌లు అందించడం ద్వారా సేవల సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ఆధునికీకరించడంలో ఈ కార్యక్రమం కీలకమని, కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కీలకమని పేర్కొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చామని, చెంద్రుగొండ మండలం మద్దుకూరు కేరళ తరహాలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అన్ని కేంద్రాలకు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల విస్తరణతో సేవలు మరింత విస్తరించాయని తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతభత్యాలు పెంపు, సంక్షేమ చర్యలు మరింత విస్తరించాలని మంత్రి ని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోలి 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ చేయడం ద్వారా ఐసీడీఎస్ సేవలు మరింత సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు. డేటా సేకరణ, నివేదికల పంపిణీ, లబ్ధిదారుల వివరాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం 2061 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. 197 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. పిల్లల వివరాల నమోదు, పోషకాహారం పంపిణీ వంటి కార్యక్రమాల్లో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు .అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 10.**



పినపాక మండల పరిధిలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించే అవకాశాన్ని కల్పిస్తూ గ్రామ సర్పంచ్ అలివేలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని న్యాయమైన ధరలకు విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం ద్వారా త్వరితగతిన ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని సర్పంచ్ అలివేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గోపాల్పూర్‌లో వుట్కూరి అశోక్ గౌడ్‌కు నివాళి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 10(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో వుట్కూరి అశోక్ గౌడ్ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మి--బిక్షపతి పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు నిమ్మల మనోహర్, వుట్కూరి ప్రణీత్ గౌడ్, మండల నాయకులు సూర మొగిలి, బైరి తిరుపతి, జూపాక యాకూబ్ తదితరులు హాజరై అశోక్ గౌడ్ సేవలను స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ అశోక్ గౌడ్ గారు గ్రామాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. వారి మరణం గ్రామానికి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాజీ జడ్పీటిసి కండే హరిప్రసాద్ .**



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్ పట్టణంలోని 6వ వార్డు గుర్రం గుట్ట కాలానికి చెందిన గుగ్గీల దత్తు అకాలమరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజి జడ్పిటిసి. బిజెపి రాష్ట్ర నాయకులు కండెహరిప్రసాద్. వాళ్ళ బిజెపి కార్యకర్తల ద్వార తెలుసుకోని వారికి .3000. రూ.ఆర్థిక సహాయం అందజేసారు. వారి పిల్లలకు అన్నీ విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అని తెలిపారు. కార్యక్రమంలో పాలాది శ్రీనివాస్. చంటి .పుల్లారెడ్డి వెంకటేష్. తోట మల్లేష్. తదితరులు పాల్గోన్నారు.

# భార్య హత్య కేసులో జీవిత ఖైదు.

**కొత్తగూడెం లీగల్:**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం ఒక భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు:

పెల్లి మండలం కొత్త తండాకు చెందిన భానోత్ ఈశ్వర్ 2020 డిసెంబర్ 4న టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన అక్క గుగ్లోత్ మంగను 16 సంవత్సరాల క్రితం టేకులపల్లి మండలం హనుమతండాకు చెందిన గుగ్లోత్ భాస్కర్‌కు వివాహం చేసారని తెలిపారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వివాహం తరువాత భాస్కర్ మద్యానికి అలవాటు పడి భార్యను తరచూ కొట్టడం, దుర్భాషలాడడం, అనుమానించడం వంటి వేధింపులకు గురి చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2020 డిసెంబర్ 2న మంగ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో, భాస్కర్ తన సోదరుడు నరేందర్‌తో కలిసి ముందుగా పథకం రచించి, ఇంట్లో ఒంటరిగా ఉన్న తన భార్యను చీరతో గొంతు నులిమి హత్య చేసి, మృతదేహాన్ని ఇల్లందు-ఖమ్మం రోడ్డులో శాంతినగర్ సమీపంలోని బావిలో పడేసినట్టు తేలింది. ఈ కేసులో నిందితుడు గుగ్లోత్ భాస్కర్ 2020 డిసెంబర్ 13న పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నరేందర్ పరారీలో ఉండగా, తరువాత అతనిపై సరైన సాక్ష్యాలు లభించలేదు. కోర్టు తీర్పు:

కోర్టు 18 మంది సాక్షులను విచారించిన అనంతరం: గుగ్లోత్ భాస్కర్‌పై హత్య నేరం (ధారా 302) రుజువు కావడంతో జీవిత ఖైదు మరియు ?1000 జరిమానా విధించింది. సాక్ష్యాలను నాశనం చేసిన నేరం (ధారా 201) కింద 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు ?1000 జరిమానా విధించింది. మొత్తం ?2000 జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయితే, గుగ్లోత్ నరేందర్‌పై నేరం రుజువు కాలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్), పి.సి.ఎల్. వీరలాల్ సహకరించారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్యే మార్గం: బర్ల కిరణ్

- సమాన హక్కులు, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బర్ల కిరణ్ (బి ఎ.ఎల్ ఎల్ బి ) సమాజానికి ప్రేరణాత్మక సందేశం అందిస్తూ ఒక ఆలోచనాత్మక కథనాన్ని విడుదల చేశారు. అంబేద్కర్ ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని, విద్య ద్వారానే చీకట్లను తొలగించి సమానత్వాన్ని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన డా, అంబేద్కర్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కిరణ్ వివరించారు. భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ అనే మూల విలువలను దేశానికి అందించారని గుర్తుచేశారు. డా అంబేద్కర్ పత్రికా రంగాన్ని కూడా సమాజ మార్పు కోసం వినియోగించి, అనేక సామాజిక అసమానతలను వెలుగులోకి తెచ్చి ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. వార్తాపత్రికల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారని చెప్పారు. లేబర్ హక్కుల పరిరక్షణలో డా అంబేద్కర్ కృషి చిరస్మరణీయమని కిరణ్ పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనం, మహిళ--పురుష సమానత్వం, సరైన పనిగంటలు, మెరుగైన పని వాతావరణం వంటి అనేక కార్మిక చట్టాలను తీసుకువచ్చి నిరుపేదల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ సమరయోధుడిగా పోరాడి గెలిచిన నాయకుడిగా నిలిచారని ఆయన కొనియాడారు. దళితుల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడి, విద్యావేత్తగా, సామాజిక సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.



**వ్యాసకర్త...**
**బర్ల కిరణ్ బి.ఎ.ఎల్ ఎల్ బి.**

డా అంబేద్కర్ జీవిత ఆశయం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమేనని కిరణ్ వివరించారు. "విద్య ద్వారానే సమాజంలో ఉన్న చీకట్లను తొలగించవచ్చు. ప్రతి ఒక్కరికీ విద్య అందాలి. అప్పుడు మాత్రమే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బర్ల కిరణ్ ప్రజలకు పిలుపునిస్తూ, డా అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. గ్రామ గ్రామాన ఆయన స్ఫూర్తిని వ్యాప్తి చేసి, విద్యను ప్రాధాన్యంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. డా అంబేద్కర్ సేవలు ఎంత చెప్పుకున్న తక్కువేనని, ఆయన చూపిన మార్గం దేశ ప్రజలకు ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని కిరణ్ స్పష్టం చేశారు.

# వడదెబ్బతో కూలీ మహిళ మృతి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 10 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌కు చెందిన బరిగల శోభ (45) వడదెబ్బతో మృతి చెందింది. వివరాల ప్రకారం, శోభ ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి పువ్వు దులుపుటకు కూలీ పనికి వెళ్లింది. పని ముగించుకుని ట్రాక్టర్‌లో తిరిగి వస్తుండగా తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ట్రాక్టర్ డబ్బాలోనే అస్వస్థతకు గురైంది. దీంతో సహచరులు వెంటనే 108కు సమాచారం అందించగా, ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఆమెను పరీక్షించి అప్పటికే వడదెబ్బ కారణంగా మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు.

# భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 10, 2026:**





భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి బదిలీ:

కొత్తగూడెం లీగల్:

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేశారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పజెప్పారని హైకోర్టు ఉత్తర్వుల పేర్కొన్నారు. వరంగల్ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి. ప్రేమలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా రానున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో షాపుల వేలానికి వ్యతిరేకంగా మహిళల నిరసన

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**



డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో నివసిస్తున్న మహిళలు మరియు లబ్ధిదారులు ఈరోజు కాలనీలో ఉన్న షాపుల (షటర్ల) ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం ఈ షాపులను బహిరంగ వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, “మేము ఎంతో ఆశతో పొందిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మా ఆత్మగౌరవానికి ప్రతీక. అయితే కాలనీలో ఉన్న షాపులను అమ్మివేస్తే, అవి శాశ్వతంగా పరాయివారి చేతుల్లోకి వెళ్లిపోతాయి. అందువల్ల వాటిని అమ్మకుండా అద్దె ప్రాతిపదికన ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.

అలాగే, “షాపుల ద్వారా వచ్చే నెలవారీ అద్దె ఆదాయాన్ని కాలనీ నిర్వహణకు వినియోగిస్తే, డ్రైనేజీ, విద్యుత్, లిఫ్ట్ మరమ్మతులు వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. దీంతో లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గుతుంది” అని తెలిపారు.

మరింతగా, “ఈ షాపుల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తే, కాలనీలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి” అని పేర్కొన్నారు.

చివరగా, ప్రభుత్వాన్ని ఉద్దేశించి, “ఒక్కసారిగా ఆస్తులను అమ్మి ఆదాయం పొందడం కాకుండా, వాటిని కాపాడి కాలనీ అభివృద్ధికి శాశ్వత మార్గం చూపండి. డబుల్ బెడ్ రూమ్ ఆస్తులను అమ్మవద్దు” అని విజ్ఞప్తి చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో షాపుల వేలానికి వ్యతిరేకంగా మహిళల నిరసన

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**



డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో నివసిస్తున్న మహిళలు మరియు లబ్ధిదారులు ఈరోజు కాలనీలో ఉన్న షాపుల (షటర్ల) ముందు నిరసన చేపట్టారు. ప్రభుత్వం ఈ షాపులను బహిరంగ వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, “మేము ఎంతో ఆశతో పొందిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మా ఆత్మగౌరవానికి ప్రతీక. అయితే కాలనీలో ఉన్న షాపులను అమ్మివేస్తే, అవి శాశ్వతంగా పరాయివారి చేతుల్లోకి వెళ్లిపోతాయి. అందువల్ల వాటిని అమ్మకుండా అద్దె ప్రాతిపదికన ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.
అలాగే, “షాపుల ద్వారా వచ్చే నెలవారీ అద్దె ఆదాయాన్ని కాలనీ నిర్వహణకు వినియోగిస్తే, డ్రైనేజీ, విద్యుత్, లిఫ్ట్ మరమ్మతులు వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. దీంతో లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గుతుంది” అని తెలిపారు.
మరింతగా, “ఈ షాపుల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తే, కాలనీలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి” అని పేర్కొన్నారు.చివరగా, ప్రభుత్వాన్ని ఉద్దేశించి, “ఒక్కసారిగా ఆస్తులను అమ్మి ఆదాయం పొందడం కాకుండా, వాటిని కాపాడి కాలనీ అభివృద్ధికి శాశ్వత మార్గం చూపండి. డబుల్ బెడ్ రూమ్ ఆస్తులను అమ్మవద్దు” అని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 10, 2026: తెలంగాణ రాష్ట్ర
ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను మంచిర్యాల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిరుపేదలకు గూడు డు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ హిందు సమ్మేళనం





**హిందూ సమ్మేళన ఆహ్వానం**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

ఎల్లారెడ్డిపేట రాచర్ల గొల్లపల్లి దేశానికి ఆత్మ హిందూ ధర్మం సాంస్కృతి మరియు హిందూ సమాజం కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని తిరిగి విశ్వగురుగా నిలపాలనే లక్ష్యంతో నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరం హిందూ సమాజం పట్ల గౌరవం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకిత భావం సేవాగుణం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి బాగా స్వమన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో మనం కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాం తేదీ 14-04-2026 సమయం సాయంత్రం 04.00 గంటలకు స్థలం హేమాద్రి గార్డెన్ రాచర్ల బొప్పాపూర్ ఎల్లారెడ్డిపేట మండలం కార్యక్రమం వివరాలు.1 సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

2. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం
3. చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు

ఆహ్వానించువారు.

శ్రీ రాచర్ల రఘురామ శర్మ( అధ్యక్షులు) మరియు కమిటీ సభ్యులు విరాట్ హిందూ సమ్మేళనం గొల్లపల్లి ఉప మండలం గడప లోపల కులం గడప దాటితే హిందువులం. ప్రియ బంధువులం ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ ధర్మాన్ని కాపాడాలి

# పుల్లలచెరువు అంగన్వాడి ఎస్టి కేంద్రంలో 8 వ పోషణ పక్వాడ కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 10 పుల్లలచెరువు.**



మండల కేంద్రమైన పుల్లలచెరువు లోని అంగన్వాడి ఎస్టి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు. బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి జింక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాల గురించి మైదాతో తయారు చేసే పదార్థాలు ప్రతిరోజు వాడకపోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటివి ప్రతిరోజు తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రీ స్కూల్ పిల్లలు ఇంటి దగ్గర సెల్ ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని, అలాగే వారి యొక్క ఆలోచన శక్తి, సామాజిక ఉద్వేగ అభివృద్ధి జరగడానికి అవ్వ, తాతలు తోటి పిల్లలందరితో కలిసి ఆడుకోవడం, తల్లిదండ్రులు పిల్లలతో ఇంటి దగ్గరే చేయించాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమె వివరించారు. 6 సంవత్సరాల లోపు బ్రెయిన్ డెవలప్మెంట్ అనేది85 శాతం2 సంవత్సరాలలోపే 80 శాతం మొత్తం పూర్తయిపోతాదని,2 సంవత్సరాల లోపు పిల్ల లలో సంరక్షణ, పోషణచాల కీలకమైనది ఆమె అన్నారు. గర్భిణీ బాలింత తల్లులు పౌష్టికాహారం సక్రమంగా తీసుకొని ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండి4 వ సంవత్సరం వచ్చిన పాపకు అక్షరభ్యాసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి,

•రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. ఃఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 10, 2026:**





గోదావరి పుష్కరాలు- 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. ః ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య లతో కలిసి దేవాదాయ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో పుష్కర ఏర్పాట్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. ః ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్, మాట్లాడుతూ గోదావరి పుష్కర ఏర్పాట్లలో భాగంగా ప్రజా ప్రయోజనకరమైన సౌకర్యాలు మాత్రమే కల్పించాలని, దేవాదాయ శాఖ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతంలో ఏర్పాటు చేసే పుష్కర ఘాట్ల వద్ద గల ఆలయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలకు సమర్పించాలని తెలిపారు. టైర్ 1 పనులలో భాగంగా పుష్కర ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సరైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పుష్కర ఘాట్లకు చేరుకునే రూట్ లో రహదారుల మరమ్మత్తు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద స్నానపు ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం మెట్ల ఏర్పాట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పారిశుద్ధ్యం, ఫుట్ పాత్, లైటింగ్ ఏర్పాట్లకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద అవసరమైన లైటింగ్ కొరకు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల ఏర్పాటు కొరకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో గల గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలి మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపంగి వెంకటరమణ .

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సమానత్వం న్యాయం స్వేచ్ఛ కోసం జీవితాంతం పోరాడారు.ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం వల్లనే మనందరికీ హక్కులు గౌరవం లభిస్తున్నాయి.విద్య ద్వారానే సమాజం మారుతుందని ఆయన నమ్మారు.అందుకే మనం కూడా చదువులో ముందుండి అన్యాయానికి ఎదురు నిలబడి, సమానత్వం కోసం పని చేయాలన్నారు.అంబేద్కర్ జయంతి అంటే కేవలం వేడుక కాదు ఆయన ఆశయాలను మన జీవితంలో అమలు చేయడమే నిజమైన నివాళి.

# డిండిలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ రవి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కేంద్రాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి ప్రారంభించారు. ప్రజలకు, ప్రయాణికులకు త్రాగునీరు అందజేసి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ రహదారి కావడం, ప్రతిరోజు పనుల నిమిత్తం పరిసర గ్రామాల ప్రజలు, ఫ్రైడే అంగడి (సంత) కావడంతో అధిక సంఖ్యలో డిండికి ప్రజలు, ప్రయాణికులు వస్తుంటారన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో





ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య, వార్డు సభ్యులు భూషిపాక బాలయ్య, గుర్రం సురేష్ అమృత్, కూతటి మహేష్, గ్రామస్తులు ఎండి రషీద్, కర్నాటి అజయ్ కుమార్, మాధవ్ గౌడ్, పంచాయతీ సిబ్బంది పొలం రాంబాబు, వావిల్ల బాలరాజు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా పూలె సేవలు చిరస్మరణీయం: ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**- అసమానతలు లేని సమాజం నిర్మాణం కోసం మహాత్మా పూలె కృషి.**

**- ప్రతి ఒక్కరికి సమాన హక్కులు, సమాన అవకాశాలు అందాలి అన్నదే ఆయన ఆశయం.**

**- కుల వివక్ష రూపు మాపడం మరియు మహిళా సాధికారత సాధన కోసం కృషి చేశారు**

**నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతిని ది**



భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహాత్మా జ్యోతిరావు పూలె గారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహాత్మా జ్యోతిరావు పూలె గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ కుల వివక్ష రూపు మాపడం మరియు బాలికలకు విద్య అందించేందుకు జ్యోతిరావు పూలె చేసిన కృషి అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు అందాలి అనే గొప్ప ఆశయంతో ఆయన జీవితాంతం శ్రమించారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా పూలె గారి సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహాత్మ పూలే గారు చూపిన సమాన హక్కులు సమాన అవకాశలు మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో సమానత్వం, సమన్యాయం దిశగా అడుగులు ముందుకేస్తుందన్నారు.

ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

# సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గం





**•మానవుని జీవన విధానం లో యోగ భాగం కావాలి**

**•భారతదేశ సనాతన వైద్యం హోమియోపతి**

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 10)**

ప్రపంచంలో మొదటి కటరాక్ట్ చికిత్స చేసింది సుశ్రుతుడు. రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం..ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం ఆయుష్ డే కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు. అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతి ని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ సుజాత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ డా. కృష్ణ మూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్,, డా. నరేష్, కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఖాశీ మెమ్మ శ్రీనివాస్, నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 10, 2026:**

ప్రజా సంక్షేమంలో భాగంగా నిరుపేదల కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమిని మండలం రాంపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులలో ఉపాధి కూలీల సంఖ్య పెంపొందించాలని, ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. కూలీలతో మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి గ్యాస్, విద్యుత్ రాయితీ, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని రోడ్డులో అవసరమైన చోట 2 కల్వర్టుల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. మల్లిడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తదనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించి, విద్యార్థులకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహార భోజనం, పాలు అందించాలని తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది. తదనంతరం భీమిని గ్రామపంచాయతీ సందర్శించి గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రాంపూర్, ఇతర గ్రామాలకు సంబంధించి కొంతమంది భూ సమస్యలపై చేసిన ఫిర్యాదులు, రికార్డులు పరిశీలించి అట్టి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. గంగామోహన్, మండల పంచాయతీ అధికారి మహేష్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, ఎ పి ఓ సత్యప్రసాద్, ఈసీ రాజేంద్రప్రసాద్, మల్లిడి గ్రామ సర్పంచ్ కర్ణ మమత, బిట్టురుపల్లి గ్రామ సర్పంచ్ పి. దశరథ్, భీమిని గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ్, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి నియామకం




**పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 10**

అనంతపురం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన సందర్భంగా సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, అలాగే అనంతపురం అర్బన్ మాజీ శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని, యువత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర పోషిస్తూ, నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

# ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత



**దొనకొండ ఏప్రిల్ 10 జనసముద్రం :**

మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 11 - 4 - 2026 శనివారం దొనకొండ పట్టణం ఎర్రబాలెం బాధాపురం. పోలేపల్లి రామ్ రెడ్డి పల్లె కందుల వారి పల్లె చిన్న గుడిపాడు పెద్దగుడిపాడు గంగాదేవి పల్లె నరసింహనాయుడుపాలెం పెద్దన్నపాలెం దొండపాడు ఈ ఊర్లకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, ఏప్రిల్ 10;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం 10:30 నిమిషాలకు మాచర్ల పట్టణం లోని సాగర్ రోడ్డు కొత్తపల్లి జంక్షన్ వద్ద ఉన్న రాధా తత్సంగం పక్కన ఎంఎస్సార్ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో, ఉదయం 11 గంటలకు మాచర్ల పట్టణంలోని 23వ వార్డు నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో, రాత్రి 7.30 నిమిషాలకు

కారంపూడి మండలం, కాకానివారిపాలెం లో జరిగే టిడిపి నాయకులు జాస్తి గంగారావు కుమారుడి వివాహ మహోత్సవంలో, రాత్రి 8.30 నిమిషాలకు వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు లో టిడిపి నాయకులు కళ్ళం రామిరెడ్డి కుమారుడి వివాహ మహోత్సవంలో, అనంతరం రాత్రి 9 గంటలకు వెల్దుర్తి మండలం, గొట్టిపాళ్ల గ్రామంలో మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధు కుమారుడు వివాహ మహోత్సవంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# పాము కాటుతో బాలిక మృతి

కొత్తపల్లి: కాకినాడ జిల్లా కొత్తపేట మండలం కోనపాపపేట గ్రామంలో పాము కాటుతో ఓ బాలిక మృతి చెందింది. చొక్కా దీపిక(14) నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున మంచం కిందకి పాము దూరింది. బాలికను పాము కాటు వేయడంతో.. కుటుంబ సభ్యులు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# మూడు ప్రైవేట్ పాఠశాలల బస్సులు దగ్ధం



కమలాపురం: మండలంలోని కోగటం గ్రామంలో గురువారం అర్ధరాత్రి వేర్వేరు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మూడు బస్సులు దగ్ధమయ్యాయి. ప్రొద్దుటూరులోని పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులను కోగటం గ్రామంలోని ఓ ఖాళీ ప్రదేశంలో నిలిపి ఉంచుతారు. నిన్న మధ్యాహ్నం విద్యార్థులను దింపి వచ్చిన తర్వాత బస్సులను యధావిధిగా గ్రామంలో పార్కింగ్ చేశారు. ఈ క్రమంలోనే అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేర్వేరు పాఠశాలలకు చెందిన మూడు బస్సులు దగ్ధమయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న వారు మంటలను అదుపు చేశారు. ఆకతాయిలెవరైనా బస్సులకు నిప్పు పెట్టారా లేదా షార్ట్‌సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం -- కోయ ఇలవేల్పు చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

భద్రాచలం గిరిజన భవనంలో ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం మరియు కోయ ఇలవేల్పు చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆదివాసి సమాజానికి చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కోయ ఇలవేల్పు చరిత్రను ప్రతిబింబించే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు మన సమాజానికి అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, వారి సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ శాసనసభ సభ్యులు చందా లింగయ్య దొరలి కూడా పాల్గొని ఆదివాసి సంస్కృతి పరిరక్షణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఐటిడిఏ పీఓ, ఐపీఎస్ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆదివాసి సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైకాపా నేతలు చరిత్ర హీనులుగా మిగిలారు: రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం: రాజధాని అమరావతిపై జగన్ విషం చిమ్ముతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మండిపడ్డారు. పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత బిల్లును వ్యతిరేకించి, వైకాపా నేతలు చరిత్ర హీనులుగా మిగిలారని విమర్శించారు. కేంద్రం సహకారంతో శ్రీకాకుళం జిల్లాలో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు. త్వరలో వంశధార ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. వంశధారపై నేరేడు బ్యారేజీ నిర్మించేందుకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ తెచ్చామన్నారు.

# చిన్న వెంకన్న సేవలో పెద్దాపురం ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 10 ద్వారకాతిరుమల.



ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఏఈవో.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఎమ్మెల్యేతో పాటు మొగతడకల శ్రీనివాసరావు, మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్, ఎమ్మెస్సార్ యూత్ సభ్యులు తదితరులున్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.





జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 10
ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

వారికి ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గోపాలపురం నియోజవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజవర్గానికి మంచి అభివృద్ధి సంక్షేమం అందించాలని కోరారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యేతో పాటు గోపాలపురం నియోజవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు కలిసి స్వామివారి దర్శించుకున్నారు.




# ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు.



జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 10
ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.

పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు యాదవ సంఘం నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవ కల్యాణ మండపంలో యాదవ సంఘం నాయకులు, ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో రాజకీయంగా ఉన్నతమైన పదవులు స్వీకరించాలని ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపసాని సిద్దిరాజు, రామారావు, కూరాకుల బుజ్జి, ములకాల రాంబాబు, ములకాల పానకాలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల తక్షణ పరిష్కార వేదిక ప్రజా దర్బార్..!





జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 10

ప్రజా సమస్యల తక్షణ పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను పరిశీలించిన అనంతరం ఫోన్ ద్వారా అధికారులకు సమస్యలను వివరించి, తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఏ సమస్య ఉన్న ప్రజా దర్బార్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో మన బడి – జ్ఞాన బాట పేరుతో విద్యావారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు







నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి

శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన పోస్టర్లు, కరపత్రాలను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా అన్ని వసతులతో అనుభవం గల

ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన అందించేలా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. ప్రతిఒక్కరూ కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం రోజునే సర్వేపల్లిరాధాకృష్ణన్ విద్యాసామాగ్రి కిట్, రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, అత్యాధునిక ల్యాబ్‌లు, స్మార్ట్‌టీవీలతో అత్యుత్తమ బోధనతో పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులందరూ తమ బిడ్డల మెరుగైన భవిష్యత్‌కు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నానో శాస్త్రవేత డా. వరద రాజులు, జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఆర్.బాలాజీరావు, డిఆర్‌వో విజయ్‌కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య, పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 20 న ఎమ్మిగనూరులో “సర్వ శాంతి విశ్వ శాంతి వేదిక

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవ్యాధి కాకర్ల చంద్ర శేఖర్ అధ్యక్షతన ఎమ్మిగనూరులో సర్వ శాంతి విశ్వ శాంతి వేదిక

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
ఎమ్మిగనూరు తేదీ : 10-04-2026.





20న జరగబోయే “సర్వ శాంతి – విశ్వ శాంతి“ వేదికనుహిందూ,వీరశైవలింగాయత్‌భాంధవ్యులందరూ జయప్రదం చేయండి.!

–తాలుకా వీరశైవ సమితి అధ్యక్షుడు బి సి నాగరాజు

శుక్రవారం ఎమ్మిగనూరు టౌన్ లోని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవాది శ్రీ కాకర్ల చంద్ర శేఖర్ గారి స్వగ్రుహంలో ఆయన అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మిగనూరు తాలుకా“ వీరశైవ లింగాయత్ సంక్షేమ సేవా సమితి“ అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికాముఖంగా మాట్లాడుతూ సనాతన ధర్మచార పథంలో భాగంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవాది శ్రీ కాకర్ల చంద్ర శేఖర్ ఈ నెల 20వ తేదీ సోమవారం అక్షయతృతీయ మరియు జగజ్యోతి, విశ్వ గురువు, మహత్మ శ్రీ బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీ నగర్ కాలనీ లోని ఆయన స్వగ్రుహంలో స్వంత ఖర్చులతో “సర్వ శాంతి – విశ్వ శాంతి“ వేదనతో శ్రీ మహాగణపతి పూజ, గోపూజ, గోదానం, సిద్ద అఘోర పాశుపత హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, శ్రీ శ్రీనివాసులు కళ్యాణం,365లింగాలతో మహ సహస్ర లింగార్చన, మరియు బసవ జయంతి మొదలైన ఎన్నో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని హిందూ భాంధవ్యులు అలాగే జంగమ, వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ భాంధవ్యులందరూ తప్పకుండా రావాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున విరివిగా వివిధ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు, వర్తక, వాణిజ్య, వ్యాపార వేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్యకర్తలైన శ్రీనివాసులు, శివ రాజ్ కుమార్, మల్లికార్జున, మంజు నాథ్, విజయ్ కుమార్, రామలింగ, వెంకటేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు,

# నెల్లూరుకు చెందిన విశ్రాంత ప్రొఫెసర్, శాస్త్రవేత్త డాక్టర్ అనుముకొండ వరద రాజులు ప్రపంచవ్యాప్తంగా అరుదైన గౌరవాన్ని అందుకోవడం నెల్లూరు జిల్లాకు ఎంతో గర్వకారణమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు







నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి

శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో నెల్లూరు నవాబుపేట నివాసి, శాస్త్రవేత్త వరదరాజులు గారిని జాయింట్ కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రకటించే ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో నెల్లూరు వాసి వరదరాజులు వరుసగా ఐదు సంవత్సరాలు (20212025) స్థానం సంపాదించడం నెల్లూరు జిల్లాకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా నిరంతర పరిశోధనలతో ముందుకు సాగుతూ శాస్త్రరంగంలో విశేష కృషి చేయడం యువతకు ఆదర్శమని అన్నారు.

పర్యావరణ అనుకూల నానో–కాంపోజిట్లు, నానో–మెడిసిన్ రంగాల్లో డాక్టర్ వరద రాజులు చేసిన పరిశోధనలు అంతర్జాతీయ గుర్తింపు పొందాయని, ఆయన కృషికి అనేక భారతీయ మరియు అంతర్జాతీయ పేటెంట్లు లభించడం రాష్ట్రానికి గౌరవకారణమని పేర్కొన్నారు. పసుపు, గోమూత్రం వంటి సహజ పదార్థాలతో అభివృద్ధి చేసిన యాంటీ–బాక్టీరియల్ నానో–కాంపోజిట్లు ఆసుపత్రి వినియోగానికి అనువుగా ఉండి, బ్యాక్టీరియా సంక్రమణలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని తెలిపారు.

ఈ పరిశోధనలకు భారత ప్రభుత్వం నుండి అనేక పేటెంట్లు, థాయ్‌లాండ్‌లో రెండు పేటెంట్లు లభించడం విశేషమన్నారు.

అంతర్జాతీయ జర్నల్స్‌లో 250కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించి, బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో అనేక సార్లు పరిశోధనల్లో పాల్గొనడం, థాయ్‌లాండ్‌లోని కింగ్ మాంగ్‌కుట్ విశ్వవిద్యాలయంలో బోధన అందించడం ఆయన ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. గతంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం కూడా ఆయన సేవలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఇటీవల అభివృద్ధి చేసిన పసుపు ఆధారిత నానో–కాంపోజిట్ ప్రయోగశాల స్థాయిలో క్యాన్సర్ కణాలను తగ్గించే సామర్థ్యం చూపడం వైద్యరంగానికి ఆశాజనకమని పేర్కొన్నారు.

ఈ ఆవిష్కరణకు భారత ప్రభుత్వ పేటెంట్ లభించగా, భవిష్యత్తులో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

నానో శాస్త్రవేత్త డాక్టర్ వరదరాజులు మాట్లాడుతూతాను ఎక్కడున్నా తనకు జన్మనిచ్చిన నెల్లూరు అంటే ప్రత్యేక అభిమానం అని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేకంగా మళ్లీ తనను నెల్లూరుకు పిలిపించి సత్కరించడం మనసుకు చాలా సంతృప్తిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ప్రాథమిక విద్య పూర్తి చేసి, వి.ఆర్. కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డీ పొందినట్లు చెప్పారు. 1950 నుంచి1972 మధ్యకాలంలో నెల్లూరులో తన విద్యాభ్యాసం పూర్తి చేసినట్లు చెప్పారు. అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా, పరిశోధకుడిగా సేవలందించి 2010లో పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. పదవీ విరమణను ముగింపుగా కాకుండా కొత్త ఆరంభంగా భావించి, పర్యావరణానికి అనుకూలమైన ప్లాస్టిక్‌లు, సాంప్రదాయ భారతీయ పదార్థాలను ఆధునిక నానో–కాంపోజిట్లుగా అభివృద్ధి చేయడంపై పరిశోధనలు చేస్తున్నట్లు చెప్పారు. వైద్యరంగంలో నానోపార్టికల్స్ అధిక ఉపరితల వైశాల్యం వల్ల తక్కువ మోతాదులోనే ఎక్కువ ఔషధ ప్రభావం సాధ్యమవుతుందని, దుష్ప్రభావాలు తగ్గించే అవకాశముందని వివరించారు. తనను నెల్లూరుకి ప్రత్యేకంగా ఆహ్వానించిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తన పరిశోధనలకు అంతర్జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపును నెల్లూరు ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇందుకు సంబంధించిన పత్రాలను జాయింట్ కలెక్టర్ కు అందజేశారు

ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయ్ కుమార్, పలువురు జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుగ్గరాజపట్నం పోర్టు విషయంలో మత్స్యకారుల పొట్ట కొట్టొద్దు

## తూపిలిపాలెం పెద్ద కాపు,మాజీ సర్పంచ్ ఆర్కేటి మహేంద్ర

నెల్లూరు, (వాకాడు ) ఏప్రిల్ 10,
జనసముద్రం జిల్లా ప్రతినిధి.



పరిశ్రమల స్థాపన మరియు అభివృద్ధికి తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని, అయితే అదే క్రమంలో తరతరాలుగా సముద్రంపైనే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీయకూడదని తూపిలిపాలెం గ్రామ పెద్దకాపు, మాజీ సర్పంచ్ ఆర్కేటి మహేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జెమిని కొత్తపాలెంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన, పోర్టు నిర్మాణం కారణంగా మత్స్యకారులు ఎదుర్కోబోయే సవాళ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత పదేళ్ల అనుభవాలను గుర్తు చేస్తూ, గతంలో ప్రైవేటు హ్యాచరీల రాకతో సముద్రపు ఉప్పు నీటి ప్రభావం వల్ల గ్రామంలోని జామాయిల్, సవక తోటలు ఎండిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నష్టాన్ని భర్తీ చేసే క్రమంలో గ్రామ పెద్దలు హ్యాచరీల యాజమాన్యాలతో చర్చలు జరిపి, ఏడాదికి సుమారు 15 నుండి 20 లక్షల రూపాయల నిధులను గ్రామానికి అందేలా ఒప్పందం కుదుర్చుకున్నారని, ఆ నిధులతో దేవాలయాల అభివృద్ధి మరియు వెనుకబడిన మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచి తూపిలిపాలెంను ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

ప్రస్తుతం నిర్మించతలపెట్టిన పోర్టు వల్ల దాదాపు 5 కిలోమీటర్ల మేర తీర ప్రాంతంలో హార్బర్ నిర్మాణం జరగనుందని, దీనివల్ల 14 గ్రామాలకు చెందిన మత్స్యకారుల వేటకి తీవ్ర ఆటంకం కలుగుతుందని మహేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందు కొన్ని కీలక డిమాండ్లను ఉంచారు. పోర్టు నిర్మాణ ప్రాంతం గుండా సముద్రంలోకి వెళ్లేందుకు మత్స్యకారులకు ప్రత్యేక ‘పాస్’ సౌకర్యం కల్పించాలని, అలాగే వేట సాగించే ప్రాంతాన్ని కోల్పోవడం వల్ల నష్టపోయే ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి భరోసా కల్పించాలని కోరారు. పరిశ్రమల అభివృద్ధికి తాము సహకరిస్తామని, అయితే ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం గ్రామ పెద్దలతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ, తూపిలిపాలెం గ్రామస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ రైతు రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ రఫీ, ఆర్ఐ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ గోపిరెడ్డి మరియు రెవెన్యూ సిబ్బందితో పాటు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతి నగరంలో జరిగే ఏఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
నర్సరావుపేట, ఏప్రిల్ 10;

ఈనెల 26,27, 28, 29వ తేదీలలో తిరుపతి నగరంలో ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం వినుకొండ రోడ్డు లోని బేవరేజ్ కార్పోరేషన్ వద్ద ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని, ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సభలో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారని ఆయన పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో ఏఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, కృష్ణ, సూరి, లక్ష్మీ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి వి వో ఏ లకు రివ్యూ సమావేశం

## సమావేశంలో సభ్యులకు పలు సూచనలు చేసిన కే జ్యోతి రాణి




**మొగల్తూరు ఏప్రిల్ 10 జనసముద్రం పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిది ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం వెలుగు కార్యాలయంలో శుక్రవారం నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన వెలుగు ఏ.పి.ఎం. కె. జ్యోతి రాణి అధ్యక్షతన మండల స్థాయి వి.వో.ఏ.లకు రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వి.వో.ఏ లకు ఏ.పి.ఎం కె.జ్యోతి రాణి పరిచయం చేసుకున్నారు. ఏ.సీసి.పి.పి 2026 2027 ఆర్థిక సంవత్సరం ప్రణాళికపై సమీక్షించారు. గత సమావేశాలపై సమీక్ష, గ్రామ సంఘం పనితీరు, సిఐఎఫ్/స్త్రీ నిధి రికవరీ, బ్యాంకు లీకేజీ, సి నారి, సిఆర్పి, మన డబ్బులు మన లెక్కలు, ఎఫ్ పి ఓ, వంటి అంశాలపై రివ్యూ జరిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనమాల కనకదుర్గ, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ భువనేశ్వరి, మొగల్తూరు మండలం మహిళా సమాఖ్య కోశాధికారి కత్తుల చంద్రావతి, వెలుగు సీ.సీ.లు డీ.ఆనంద్ కుమారి, దంపన బోయిన విజయలక్ష్మి, కే.సత్యనారాయణ, కార్యాలయ అకౌంటెంట్ శ్రీకళ, మరియు మండల స్థాయిలో 58 మంది వి.వో.ఏ.లు పాల్గొన్నారు.



# నరసాపురం డిఎస్పీగా మేక సుధాకర్

**నరసాపురం ఏప్రిల్ 10 జనసముద్రం పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం డివిజన్ పరిధి డీఎస్పీగా మేక సుధాకర్ ను నరసాపురం డిఎస్పీగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. మేక సుధాకర్ ఈ జిల్లాలో గతంలో పని చేసి ఈ ప్రాంత ప్రజల రక్షణకు ఆయన విశేషంగా కృషి చేశారు. ఈ ప్రాంతంపై పట్టుకున్న వ్యక్తి నరసాపురం డిఎస్పీగా ఈ ప్రాంతానికి రావడం శుభ పరిణామని ప్రస్తుతం డిఎస్పీ హోదాలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం డివిజనకు బదిలీపై రావడంతో ఈ ప్రాంతానికి చెందిన ఆయన అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్లాప్ ఆటో డ్రైవర్లు కు వెంటనే జీతాలు చెల్లించాలీ



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్11,**

క్లాప్ ఆటో లోడర్స్కు మూడు నెలల బకాయి జీతాలు చెల్లించలేదని మెరుపు నిరసన కార్యక్రమం డ్యూటీలు బంద్ చేసి జివిఎంసి గాజువాక జోనల్ ఆఫీస్ సైడు యాడ్ వద్ద చేశారు. అధికారులు స్పందన లేక అవస్థలు పడ్డారు. క్లాప్ ఆటో టాటా ఏసీ చెత్త బళ్ళు కదల లేదు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు నేత గొలగాని అప్పారావు & శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.మణి సంఘీభావంగా హాజరై లోడర్స్ ఆవేదన అర్థం చేసుకుని తిండి లేకుండా పని చేయాలంటే ఈ మానవ దేహం పనికి సహకారిస్తాదా అని ప్రశ్నించారు. ఒక ఉద్యోగం ఇంట్లో నలుగురికి జీవనం అని అన్నారు. సదర విషయం ఏ ఎం ఓ హెచ్ కిరణ్ కుమార్ కి తెలియజేయగా బిల్లు పెట్టి యున్నాం ఆడిటింగ్ అవుతుంది వారం రోజుల్లో వస్తాయి అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ మణి, మహిళా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, గాజువాక జోన్ పరిధి పొల్యూషన్ గ్రామం , ఊరుగా మట్టి, మసానం, ధూమ్, ధూళి, చీకటిగా నల్లటి బొగ్గు, బుగ్గ, భారీ వాహనాల శబ్దం తో ఇక్కడ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు ప్రాణాలుకు హాని కలిగిస్తున్నాయి, లేడీస్కు గర్భాశయం అవుతుంది. అనారోగ్యం పాలు అవుతున్నారు. తెచ్చిన డబ్బు జబ్బుల కోసం, వైద్యం ఖర్చు అవుతుంది అని అన్నారు. అందుకే ఈనెల 12వ తేదీన పొల్యూషన్ నివారణ కోసం వై జంక్షన్ వద్ద నిర్వహించు బహిరంగ సభకు హాజరుకావాలని అన్నారు.

# జాతీయ రహదారిపై అల్లీపురం క్రాస్ వద్ద సర్వీసు రోడ్ల ఏర్పాటుకు చర్యలు



- అల్లీపురం క్రాస్ రోడ్డు వద్ద హైవేపై తరచూ , ట్రాఫిక్ జాంలు
- నిత్యం ఇదే సమస్య పునరావృతం అవుతుండటంతో పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చౌదరి, కార్పొరేషన్ కమిషనర్ నందన్ తో కలసి సర్వీసు రోడ్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాల పరిశీలన సర్వీసు రోడ్లు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో పాటు



ప్రమాదాలను తగ్గించవచ్చని నిర్ణయం త్వరలోనే హైవే పక్కన ఎన్టీఆర్ నగర్ పెట్రోల్ బంకు వద్ద నుంచి నరుకూరు రోడ్డు వరకు సర్వీసు రోడ్డు నిర్మాణానికి చర్యలు అల్లీపురం నుంచి హైవే పైకి ఎక్కే చోట ఎన్టీఆర్ నగర్ వరకు సర్వీసు రోడ్డు నిర్మించేలా చర్చలు

ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ట్రాఫిక్ జాం సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులను కోరిన సోమిరెడ్డి

# ద్వారకా మండల టైలర్స్ నూతన కమిటీ ఏర్పాటు.

## అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేలటూరి సత్యనారాయణ.





**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 10 ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమలలో ద్వారకా మండల టైలర్స్ నూతన కమిటీని ఏర్పాటు గురువారం చేశారు. అధ్యక్షులుగా నెలటూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జంగం లక్ష్మణరావు, గౌరవాధ్యక్షులు,ముఖ్య సలహాదారులు గా గురజాల చంద్రరావు,మహిళా అధ్యక్షరాలుగా గుడివాడ అంజలీదేవి, సెక్రటరీగా వర్థినీడి రంగ నాగలక్ష్మి, జాయింట్ సెక్రటరీగా యడ్లపల్లి నటరాజ్,కోశాధికారిగా సవరం వాణి దుర్గ, సొసైటీ డైరెక్టర్గా ఎర్రం శెట్టి కరుణ,షేక్ కరీమున్నిషా బేగం, సంగం డైరెక్టర్లుగా అన్నపనేని పద్మలత,కర్రి శాంతి కుమారి, ఖండవల్లి దివ్య వాణి,సయ్యద్ సలీం, కొమరిపాలెపు గణేష్ బాబు, మనెల్లి పెంటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన సత్యనారాయణని కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ద్వారకాతిరుమల మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా మండలంలోని కుట్టు మిషన్ ద్వారా జీవనోపాధి పొందుతున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందేటట్టు వారికి ఏదైనా ఆపది వాటిల్లితే అందరం కలిసికట్టుగా సమస్య పరిష్కరించే విధంగా ముందుకు సాగుతామన్నారు.

# దుగ్గరాజపట్నం పోర్టు విషయంలో పేదలకు అన్యాయం జరిగితే సహించం:

## తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి!"

**నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి:**

ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలంలో ప్రతిష్టాత్మక దుగరాజపట్నం నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఈ కేంద్రం స్థాపనలో భాగంగా జమీన్ కొత్తపాలెం పంచాయతీ పరిధిలో భూసేకరణ నిమిత్తం గురువారం అధికారికంగా గ్రామసభను నిర్వహించారు. మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) సయ్యద్ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ రౌతు రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటును స్వాగతిస్తూనే స్థానిక ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు.



రాజకీయాలకు అతీతంగా, ఒక గ్రామ స్థిర నివాసిగా బాధితుల పక్షాన నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో బిజెఆర్, మాగుంట, ఎన్ఐటిటి వంటి ప్రైవేట్ సంస్థలు భూసేకరణ పేరుతో నిరుపేద ప్రజలను మభ్యపెట్టి భూములు తీసుకోవడం వల్ల నేడు వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅధికారులదృష్టికితీసుకువచ్చారు. ప్రస్తుత ప్రాజెక్టు విషయంలో గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకూడదని, చుట్టుపక్కల ఉన్న పేదలకు ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం, ఇతర ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు బాధ్యతాయుతమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, తుపిలిపాలెం పెద్దకాపు ఆర్కేటి మహేంద్ర, టీడీపీ నాయకులు వెంకటకృష్ణారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ రఫీ, ఆర్ఐ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూసేకరణపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచిన గ్రామస్థులు, ఈ సభను విజయవంతం చేశారు.

# సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నెల్లూరు, ఏప్రిల్ 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్య సాధనగా కూటమి ప్రభుత్వం ప్రజాసేవలో ముందడుగు వేస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే,డాక్టర్, నెలవల విజయశ్రీ అన్నారు. ఓజిలి మండల పరిధిలోని కురుగొండ పి ఎ సి ఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా. అంకయ్య ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ, సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేపట్టారు, ప్రజా వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన గృహ నిర్మాణం, త్రాగునీరు, పటిష్టమైన పక్కా రోడ్లు ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మంజూరు చేస్తున్నారని తెలియజేశారు.

గత ఐదేళ్లుగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు నోచుకోని పనులను పూర్తి చేయడానికి కురుగొండ గ్రామానికి 1 కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన నాటినుండి నేటి వరకు 6 సార్లు పర్యటించి, అవసరమైన పనులను గుర్తించడం జరిగిందన్నారు. కురుగొండ గ్రామానికి అభివృద్ధి ప్రదాతగా , పార్టీని భుజాన వేసుకొని



నడిపిస్తున్న నాయకుడు దారా అంకయ్య గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం ఈ గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని వెల్లడించారు. అదేవిధంగా నిరుపేదలకు అవసరమైన ఇంటి పట్టాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. భూ సర్వే నిర్వహించి పక్కాగా భూ రికార్డులు ఉండేలా, ఆక్రమిత ప్రభుత్వ భూములు గుర్తించేలా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. కృష్ణ పట్టణం కు వెళుతున్న సాగరమాల జాతీయ రహదారి నిర్మాణం పక్కనే నాయుడుపేట నుండి, కురుగొండ వరకు ప్రజా సౌకర్యార్థం సర్వీస్ రోడ్డుకు సంబంధిత అధికారులకు సిఫారస్సు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆరుగురు సభ్యులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ పూర్తయిన సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.పార్టీ మండల అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్యయాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధినే ఆదర్శంగా పేదల సంక్షేమ దిశగా సూపర్-6 పథకాలతో పాటు స్త్రీ -శక్తి వంటి పథకాలను అమలు చేసిందని తెలియపరచాలి. ఎన్నో ఏళ్లుగా మట్టి రోడ్లకే పరిమితమైన వీధులు నేడు సీసీ రోడ్లతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.

అనంతరం పిఏసిఎస్ అధ్యక్షులు దారా అంకయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆనవాళ్లే లేవనుకున్న గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటుతో ప్రజాధరణ ఎంత ఉందో నిరూపించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల విజయ దుందుభి మోగించేందుకు పార్టీ క్యాడర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారం, పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కురుగొండను దత్తత తీసుకున్న గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రగతి పదంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మండల టిడిపి అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య, యాదవ్, మాజీ అధ్యక్షులు, కురుగొండ సొసైటీ అధ్యక్షులు దారా అంకయ్య, సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, యువ నాయకులు పార్థసారథి, దువ్వూరు శ్రీనివాసరెడ్డి, మైనారిటీ నాయకులు ఖలీల్ ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర హెచ్చరిక జారీ చేయబడింది

**నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాల కువెళ్లకూడదు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి.

పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి.

చాలా ముఖ్యమైన సమాచారం

పౌర రక్షణ విభాగం ప్రజలు మరియు నివాసితులకు క్రింది సూచనలు చేస్తోంది.

రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. లికాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి

కార్లలో ఉంచకూడని వస్తువులు గ్యాస్ పదార్థాలు లైటర్లు కార్బోనేటెడ్ పానీయాలు సుగంధ ద్రవ్యాలు మరియు బ్యాటరీలు గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండి ,సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి,ఉదయం ఈ సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించండి, ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి,

**ఇతర జాగ్రత్తలు**

తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు, కాబట్టి జాగ్రత్తగా ఉండండి

ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి

గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దు

విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు

అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి

ప్రతి 23 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి

బయట ఉష్ణోగ్రత 4547లీజ ఉన్నప్పుడు, ఇంట్లో ూజని 2425లీజ వద్ద ఉంచండి

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్ప కోవాలి



**నెల్లూరు,( ముత్తుకూరు), ఏప్రిల్ 10, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

# ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే సోమిరెడ్డి అర్జీలు స్వీకరణ.

నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యల నుంచి ఆయన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారుల సమక్షంలో చేపట్టారు. అత్యధికంగా 85 అర్జీలు తీసుకోగా ప్రధానంగా రెవెన్యూ శాఖ పరంగా ఉన్నవి. గత ప్రభుత్వ పరిపాలనలో రికార్డులు మార్చి వేయడం వల్ల ఇలాంటి దుస్థితి వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ అర్జీలు తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. 2600 అర్జీలతో పీజీఆర్ఎస్ లో సర్వేపల్లి రాష్ట్ర స్థాయిలో తొమ్మిదో స్థానంలో ఉన్నట్లు సోమిరెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సారిగా గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం చెముడుగుంట శ్రిడ్స్ కళ్యాణమండపంలోస్పెషల్‌గ్రీవెన్స్‌నిర్వహించామన్నారు. ప్రతి మండలంలోనూ ప్రజాదర్బార్ లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా మూడు వేల మంది గిరిజన కుటుంబాలకు ఆధార్ కార్డులు ఇప్పించినామని ఎమ్మెల్యే సోమిరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

## ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు మొగల్తూరు మండలం

**మొగల్తూరు ఏప్రిల్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు గ్రామంలో ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతసంఘ సంస్కర్త, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ముందస్తుగా అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమానికిచైర్మన్ రాంబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

రాంబాబు మాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా అట్టడుగు వర్గాల విద్యా సాధికారత కోసం పోరాడిన ధీశాలి జ్యోతిరావు పూలే. ఆయన వేసిన పునాదుల వల్లే నేడు సమాజంలో బలహీన వర్గాలు,మహిళలుఉన్నతశిఖరాలనుఅధిరోహిస్తున్నారు. విద్య లేని వాడు వివేకం కోల్పోతాడు అని చాటిచెప్పిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి, అని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు విద్య, వైద్యం అందేలా చూడటమే జ్యోతిరావు పూలే కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని యువత పూలే జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బర్రి రామస్వామి, పి గణేష్, పి వర్మ , కే అనిల్, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ని నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం- ఎమ్మెల్యే రాము

**జనసముద్ర న్యూస్ ,ఏప్రిల్.10.**
**గుడివాడ నియోజవర్గం ప్రతినిధి.**

గుడివాడ స్థానిక మున్సిపల్ ఆఫీస్ నందు ఈ క్లాత్ బ్యాగులు గుడివాడ పురపాలక సంఘం నిర్వహిస్తున్న పర్యావరణ అవగాహన కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన- ఎమ్మెల్యే రాము

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సందేశం ఇచ్చిన- ఎమ్మెల్యే రాము

స్వచ్ఛత కార్యక్రమాల భాగంగా నగరాన్ని శుభ్రంగా ఉంచే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రజలకు ఈ క్లాత్ బ్యాగులను అందించడం జరిగింది.

1937 లో స్థాపించిన గుడివాడ పురపాలక సంఘానికి ఇటీవల రూపొందించిన లోగో ఈ బ్యాగుల పై ప్రత్యేక ఆకర్షణయంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ S. మనోహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## గన్నవరంలో కుందేటి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉంగుటూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు జరిగాయి.



ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి నాయకులు, నాలుగు మండలాల ప్రతినిధులు మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో చంద్రశేఖర్ చేత కేక్ కట్ చేయించిన నాయకులు, ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్‌లో వినాయక విగ్రహ ప్రతిష్ట, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు







**హనుమాన్ జంక్షన్ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో శుక్రవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆయన సతీమణి జ్ఞానేశ్వరి తో కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక గణపతి దేవాలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో

నిర్వహించిన శ్రీ వరసిద్ధి గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన

ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు.

అనంతరం హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్డులోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

ఆలయంలో నిన్నటి నుండి ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని

దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల రెండో రోజైన నేడు ఉదయం 6 గంటల నుంచే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చతుస్థానార్చనలు, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి శ్రీ సూక్త హోమం నిర్వహించగా, మహిళల ఆధ్వర్యంలో సామూహిక సహస్ర కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. సాయంత్రం దైవిక రాయబారోత్సవం, మంగళాశాసనం వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీనివాసరావు, చలమలశెట్టి రమేష్, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, వడ్డిల్లి లక్ష్మీ, చింతల వెంకట అప్పారావు, మొవ్వ వేణుగోపాల్, చలసాని శ్రీనివాసరావు, యలమంచిలి మూర్తి, నందిగం స్వామి,ఎస్.కేసాంబశివరావు,తవ్వా పూర్ణచంద్రరావు, దుట్టా శివన్నారాయణ, అరుమళ్ళ కృష్ణారెడ్డి, తాడిశెట్టి శ్రీను, కడవకొల్లు రాజేష్, అవిర్నేని భవాని శంకర్, కొల్లూరు చంద్రకాంత్, వలివేటి కిషోర్, లింగం శ్రీధర్, ఆర్నేపల్లి సూరిబాబు, గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల.అభివృద్ధి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము









**జన సముద్రం న్యూస్ ,ఏప్రిల్.10**
**గుడివాడ నియోజవర్గం. ప్రతినిధి. .**

మౌలిక వసతులు కల్పన పై... అర్బన్ గ్రీనరీ డెవలప్మెంట్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే

బేతవోలులో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు... చెరువులో డ్రాఫ్ట్ నిర్మాణం అర్బన్ గ్రీనరీ నిధులతో పార్కుల అభివృద్ధిపై దృష్టి... గుడివాడ పట్టణ వ్యాప్తంగా త్రాగునీరు అందించే ప్రధాన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రెండు ట్యాంకుల గట్ల పటిష్టతపై దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు.

అర్బన్ గ్రీనరీ & డెవలప్మెంట్ మరియు మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులతో గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం సమావేశం అయ్యారు.

పట్టణంలోని ప్రధాన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అభివృద్ధి, బేతవోలులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ, సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న చెరువు సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే రాము చర్చించారు. అర్బన్ గ్రీనరీ డెవలప్మెంట్ నిధులతో చేయనున్న అభివృద్ధి పనులపై అధికారులకు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... హెడ్ వాటర్ వర్క్స్ వద్దగల పాత, కొత్త సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల గట్లు పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామనీ, అందుకు అవసరమైన నల్ల మట్టినీ ముందే సిద్ధం చేసేలా దృష్టి పెట్టినట్లు తెలిపారు. నాగన్న చెరువు అభివృద్ధికి సమావేశంలో చర్చించామన్నారు.

అర్బన్ గ్రీనరీ నిధులతో పట్టణంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

స్థానికులు ఇచ్చిన విజ్ఞప్తుల మేరకు బేతవోలు చెరువులో డ్రాప్ట నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు.అర్బన్ డెవలప్మెంట్ నిధులు రూ. 2.5 కోట్లతో బేతవోలులో డ్రైనేజీల నిర్మాణం, పార్కు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కమిషనర్ . మనోహర్, ఎం ఈ ప్రసాద్, ఏవో జి టి నాయుడు, ఏపీ జి బి సి ఎస్సీ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ బేబీ, ఇంజనీరింగ్ టీం, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

**నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్సును నిర్వహించారు. ఈ సదస్సులో రెవెన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్, మ్యూటేషన్లు, చుక్కల భూములు, 22ఎ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే, పెండింగ్ కోర్టు కేసులు మొదలైన రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. మండలాల వారీగా తహశీల్దార్లతో పెండింగ్ సమస్యలపై చర్చించారు.





ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయాల్లో ఒక ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకుని పనిచేస్తే పెండింగ్ సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన అమెండ్‌మెంట్ సర్క్యులర్స్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. జిల్లాలో కోర్టు కేసులు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని చివరి వరకు వేచి చూడకుండా సకాలంలో తాసిల్దార్లు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు తప్పులను వెంటనే సరి చేయాలన్నారు. రీ సర్వే సమస్యలపై వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కాన్ఫరెన్సులో డిఆర్వో విజయ్‌కుమార్, ఆర్డీవోలు అనూష, పావని, ఎలీషా, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

## జవకల గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు దాడి ఘటన విచారణ చేసిన డీఎస్పీ విజయ్ కుమార్

**శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండలం**
**ఏప్రిల్ 10వ తేదీ 2026ట జనసముద్రం న్యూస్:**


పుట్టపర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి విజయ్ కుమార్ అమ డగూరు మండల విలేకరులతో డిఎస్పి ఆయన మాట్లాడుతూ

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమడగూరు మండలంలోని జవకల గ్రామం గ్రామానికి చెందిన సప్పిడి నిర్మల భర్త చప్పిడి పెద్ద నరసింహులు ఇదే జవకల గ్రామానికి చెందిన కురబ కులమునకు చెందిన బుడిగి దర్శన్ బుడిగి రమణ వీరిద్దరపైన ఆమడగూరు పోలీస్ స్టేషన్లో దాడి చేసి మాదిగ లంజా మాదిగ నా కొడకా అని నిర్మలమ్మను జుట్టు పట్టుకుని కొట్టి నిర్మలమ్మ భర్తను చెప్పుకాలతో తన్నాడు దాడి చేశారని ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని వీరి నుండి ప్రాణహాని ఉన్నదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

విచారణనిమిత్తముఇరువురిని విచారించివాగ్మూలము తీసుకున్నాము సాక్షాలు నుండి కూడా వాగ్మూలం తీసుకున్నాము



## ఘనంగా విన్సెంట్ ఫెర్రర్ 106వ జన్మదిన వేడుకలు




**శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండలం,**
**ఏప్రిల్ 9వ తేదీ 2026 జనసముద్రం న్యూస్ :**

అమడగూరు మండలంలోని పూలికుంటపల్లి గోపాల్ నాయక్ ఎగువ తండా దిగువ తండా జౌకల మహమ్మదాబాద్ గ్రామం ఆర్డిటి కమ్యూనిటీ భవనం ఆవరణంలోనే ఏప్రిల్ 9వ తేదీ గురువారం నాడు ఆర్డిటి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సి డి సి మెంబర్ గొందిపల్లి లక్ష్మీనరసమ్మ మహిళా సంఘాలు సి బి టి టీచర్ కానగా గంగాద్రి ఆర్డిటి కోఆర్డినేటర్ ఎం వెంకటేష్ అధ్యక్షతన ఆర్డిటి సంస్థ మహనీయుడు అధినేత వ్యవస్థాపకులుకరువు నేలపై ఉదయించిన సూర్యుడు పేదల జీవితాలతో కోటి కాంతులు జ్యోతి స్వరూపుడు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థ అధినేత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

పై తెలిపిన అన్ని గ్రామాలలోని మొదట పురవీధుల గుండా ఫాదర్ విన్సెంట్ చిత్రపటాము ఊరేగింపు నినాదాలు చేశారు. వివిధ గ్రామాలలోని 106వ జయంతి వేడుకలు నిర్వహించారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం పై తల్లులకు అవగాహన



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 11 :**

పుల్లలచెరువు మండల కేంద్రమై పుల్లలచెరువులోని అంగన్వాడి మెయిన్ సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త కుమారి మాట్లాడుతూ 2 సంవత్సరాలలోపు పిల్లలకు జింక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం5 సంవత్సరాలు నిండిన పిల్లలను మెయిన్ mpps పాఠశాలలో చేర్చడమైనది. ఎండ తీవ్రతకు, వడగాల్పులకు గురి కాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త కుమారి, తల్లులు పాల్గొన్నారు

## విరాట్ హిందు సమ్మేళనం ,హిందూ సమ్మేళన ఆహ్వానం









**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**

ఎల్లారెడ్డిపేట రాచర్ల గొల్లపల్లి దేశానికి ఆత్మ హిందూ ధర్మం సాంస్కృతి మరియు హిందూ సమాజం కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వపురుగా నిలపాలనే లక్ష్యంతో నేటి కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరం హిందూ సమాజం పట్ల గౌరవం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకిత భావం సేవాగుణం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి బాగా స్వమన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో మనం కుటుంబ సమేతంగాపాల్గొనాలని సాధారంగా ఆహ్వానిస్తున్నాం

తేదీ 14-04-2026 సమయం సాయంత్రం 04.00 గంటలకు

స్థలం హేమాద్రి గార్డెన్ రాచర్ల బొప్పాపూర్ ఎల్లారెడ్డిపేట మండలం

కార్యక్రమం వివరాలు 1.సామూహిక విష్ణు సహస్రనామపు పారాయణం

2. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం
3. చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు

**ఆహ్వానించువారు.**

శ్రీ రాచర్ల రఘురామ శర్మ( అధ్యక్షులు) మరియు కమిటీ సభ్యులు విరాట్ హిందూ సమ్మేళనం గొల్లపల్లి ఉప మండలం గడప లోపల కులం గడప దాడితే హిందువులం. ప్రియ బంధువులం ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ ధర్మాన్ని కాపాడాలి

## అమరావతి చట్టబద్ధతపై కృతజ్ఞతగా లక్కిరెడ్డిపల్లి లో ర్యాలీ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**

లక్కిరెడ్డి పల్లె మండలం టౌన్ నందు రాష్ట్ర రాజధానిగా అమరావతిని పార్లమెంట్ చట్ట సభలలో ఆమోదించినందుకు సంఘీభావంగా లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూభారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

ఈ క్రమంలో లక్కిరెడ్డిపల్లె మండల కార్యాలయం నుండి బస్టాండు వరకు కూటమి ప్రభుత్వం జై సీఎం నాయకత్వం వర్ధిల్లాలని, జై అమరావతి థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు.



ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ , ముక్తార్ , రసూల్,కావలి ఆంజనేయులు, రిజ్వాన్, బాబు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, నంబర్ ఓబులేసు, డీలర్ రామాంజనేయులు, మల్లీ మధు బోనాల ధను తో పాటు పిడివోలు సుబ్బారెడ్డి, రజనీష్ రెడ్డి, వేణుగోపాల్ , గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# కుమ్మరపల్లి గ్రామస్థులకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రిమండిపల్లి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**

శుక్రవారం రోజు మధ్యాహ్నం రామాపురం మండలం, పాలన్నగారిపల్లి గ్రామం, కుమ్మరపల్లి నందు త్రాగునీటి కోసం రూ.2.5 లక్షల నిధులతో నూతన బోర్ వెల్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....**

గత ఎన్నో ఏళ్లుగా కుమ్మరపల్లి గ్రామంలో మంచినీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో వెంటనే బోరు వేయించి మోటార్ బిగించి గ్రామానికి మంచి నీటిసరఫరా చేస్తామన్నారు...



ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకులు నాగ సుబ్బారెడ్డి, హరినాద్ రెడ్డి,ఇరుగుల్ రెడ్డి , శివారెడ్డి,సహదేవ రెడ్డి, అల్లాభాకాష్ మరియు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# షేక్ సైదా బర్త్‌డే సేవా సందేశం దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి వినూత్నంగా వేడుకలు

**మార్కాపురం ఏప్రిల్ 10 (జన సముద్రం న్యూస్)**

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయ కులు సేవాకార్యక్రమాలతోప్రత్యేకంగాజరుపుకున్నారు . పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీలో దివ్యాంగుల పిల్లల మధ్య కేక్ కట్ చేసి సైదాకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

షేక్ సైదా నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవం పొందుతోందని అన్నారు.

సమాజ సేవలో ముందుండే సైదా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.







ఈ వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని గౌరవించి, ప్రాణాలను కాపాడుకోండి.

## -మైనర్ బాలురుకు డ్రైవింగ్ నడిపేవారికి అవగహన.

**కుందుర్పి ఏప్రిల్ 10 జన సముద్రం న్యూస్ :**

చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించండని,మి విలువైన ప్రాణాలను కాపాడుకోండని కుందుర్పి మండల ఎస్ ఐ, జి మహేష్ ప్రజలకు ,మైనర్ బాలరకు పిలుపునిచ్చారు.

మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలను నడిపే వారికి పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించి మైనర్ బాలురుకు అవగాహన కల్పించేలా జన జాగృతి కల్పించామని స్థానిక ఎస్సై జి మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తూ మైనర్ బాలురు ద్విచక్ర వాహనాల నడుపుతున్న వారిని ఎస్ఐ గుర్తించి వారిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి అవగాహన కల్పించి తగు సలహాలు, సూచనలును సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, మహేష్ విలేకరులతో మాట్లాడుతూ. ప్రాణాపాయం, భద్రత అనుభవం లేకపోవడం: మైనర్లకు ట్రాఫిక్ నిబంధనల మీద అవగాహన ఉండదున్నారు, తద్వార రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం 80% ఎక్కువగా ఉంటుందన్నారు.

**నిర్ణయాత్మక శక్తి:** అత్యవసరసమయాల్లో వాహనాన్ని ఎలా నియంత్రించాలో మైనర్లు సరైన నిర్ణయం తీసుకోలేరున్నారు.

**అతివేగం:** కౌమారదశలో ఉండే ఉత్సాహం వల్ల వాహనాలను అతివేగంతో నడిపి ప్రాణాల మీదకు కొని తెచ్చుకుంటారు అన్నారు.

చట్టపరమైన పరిణామాలు మోటార్ వెహికల్ యాక్ట్

**తల్లిదండ్రులపై చర్యలు:** మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే, ఆ వాహన యజమాని లేదా తల్లిదండ్రులకు 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ,25,000లును జరిమానా విధిస్తారున్నారు.



**లైసెన్స్ రద్దు:** వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఆర్,సి, 12 నెలల పాటు రద్దు చేయబడుతుందన్నారు.

**భవిష్యత్తుపై ప్రభావం:**

మైనర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తికి 25 ఏళ్లు వచ్చే వరకు లెర్నింగ్ లైసెన్స్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ పొందే అర్హత ఉండదున్నారు.

**ఆర్థిక నష్టాలు**

ఇన్సూరెన్స్ వర్తించదు: మైనర్లు ప్రమాదం చేస్తే, ఇన్సూరెన్స్ కంపెనీలు ఎలాంటి పరిహారం చెల్లించవు అని వివరించారు. వాహనానికి జరిగిన నష్టం లేదా ఎదుటివారికి జరిగిన నష్టాన్ని పూర్తిగా తల్లిదండ్రులే భరించాలని తెలిపారు.

కోర్టు ఖర్చులు: ప్రమాదం జరిగినప్పుడు కోర్టు కేసులు, లాయర్ ఫీజులు కుటుంబానికి పెద్ద ఆర్థిక భారంగా మారుతాయని వివరించారు.

**తల్లిదండ్రుల బాధ్యత అవగాహన కల్పించడం:**

పిల్లలకు వాహనం ఇవ్వడం ప్రేమ కాదు, వారిని ప్రమాదంలోకి నెట్టడమే అని తల్లిదండ్రులు గుర్తించాలి.

**పర్యవేక్షణ:** పిల్లల చేతికి వాహనం తాళాలు దొరకకుండా జాగ్రత్త వహించాలి కోరారు.

**ప్రత్యామ్నాయం:** స్కూల్‌కు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి సైకిల్ లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ బస్సు వాడేలా ప్రోత్సహించాలిని సూచించారు.

**ముఖ్య గమనిక:** ఒక్క నిమిషం సరదా కోసం చేసే మైనర్ డ్రైవింగ్, ఒక నిండు జీవితాన్ని బలి తీసుకోవడమే కాకుండా, ఒక కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తుందని, తద్వారా చట్టాన్ని ప్రతి ఒక్కరు గౌరవించండి ప్రాణాలను కాపాడండి అని ఎస్ఐ మహేష్ మైనర్ బాలికలకు ప్రజలకు పిలుపునిచ్చారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా కూటమి ప్రభుత్వం

**- సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మా పూలే**
**- సమాజంలోని అసమానతలను రూపు మాపి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే పూలె గారికి ఇచ్చే నిజమైన నివాళి.**
**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**నెల్లూరు, ఏప్రిల్ 10, జనసముద్రం జిల్లా ప్రతి నిధి**

భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కుల వివక్ష లేని సమాజం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే చేసిన పోరాటం దేశ చరిత్రలో అజరామరమని ఆమె ఒక ప్రకటనలో కొనియాడారు.

ముఖ్యంగా మహిళా విద్యే సామాజిక మార్పుకు మూలమని నమ్మిన పూలే, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసిచేసిన కృషి నేటి



తరానికి స్ఫూర్తిదాయకమన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన మరియు బడుగు, బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.

బలహీన వర్గాలను వెన్నెముకగా భావించే కూటమి ప్రభుత్వం వారి ఆర్థిక మరియు రాజకీయ సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ పూలే కలలుగన్న సామాజిక సమానత్వ ఆశయ సాధనకు కృషి చేస్తుందన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహాత్మా పూలే అడుగుజాడల్లో నడుస్తూ కోవూరు నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. సమాజంలోని అసమానతలను రూపు మాపి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడటమే మహాత్మా జ్యోతిరావు పూలే గారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు.

# ఘనంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు.

**కుక్కునూరు ఏప్రిల్ 10 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**




ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజునే పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మునిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరు ఎంపీ గారు కుక్కునూరు మండలానికి మరియు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం లో గల గ్రామాలకు చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. పుట్ట మహేష్ గారి నాయకత్వం ఈ విధంగానే కొనసాగాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సరిహద్దు సత్యనారాయణ, రమణ రాజు, పిచ్చుక రాజు, దండా భక్తుల నరసింహారావు, పాదం రాము, సుర్ల సూర్యం, మాచర్ల రమణయ్య, పిచ్చుక హరిబాబు, గుర్రం ఉదయ్, కట్టెబోయిన రాంబాబు, అంగిరేకుల బాలాజీ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని జయప్రదం చేయండి: యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 10**



లక్కిరెడ్డిపల్లి లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మరియు డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు మహాత్మా జ్యోతిరావు పూలేలి జయంతి సందర్భంగా శనివారం ఉదయం 9:00 గంటలకు లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని గ్రామాల నుండి విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానులి అని మండల తెలుగుదేశం నాయకుడు యనమల మదన్మోహన్ తెలిపారు

# పిడుగు పాటుకు కర్నూలు జిల్లా వాసి మృతి



**ఎమ్మిగనూరు జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10**

ఎమ్మిగనూరు మండలంలోని ఏనుగుబాల గ్రామంలో దారుణం జరిగింది.బతుకు తెరువు కోసం వలస వెళ్లి తిరిగిరనిలోకానికి వెళ్ళిన సురేష్ (21) ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల గ్రామం నుండి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కంటిపూడి గ్రామానికి మిరపకోతల పనికి వలస వెళ్లారు.. గురువారం పొలాల్లో సురేష్ మిరపకాయలు కోతలు కోస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. పిడుగుపాటుకు గురై సురేష్ అక్కడికక్కడే మరణించడం జరిగింది..

ఈ ఘటనలో మరో కూలికి తీవ్ర గాయాలు కావడంతో సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం అందిస్తున్నారు. అయినప్పటికి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు...

# గొట్టిపాటి రవికుమార్ ని, పొంగూరి నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసైనికులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 10;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ ను వారి ఛాంబర్ లలో శుక్రవారం ఛాంబర్ లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బూసా రామాంజనేయులు, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య మరియు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# విద్యుత్ విజిలెన్స్ దాడులు





**దొనకొండ ఏప్రిల్ 10 జన సముద్రం :**

మండలంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్సీ కట్టా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దర్శి ఈఈ పి శ్రీనివాసరావు డిపి ఈఈ పద్మావతి సమక్షంలో పలువురు డిఈఈ ఏఈ లు విద్యుత్ సిబ్బంది 32 బ్యాచులుగా ఏర్పడి దొనకొండ మండలం అంతా విస్తృతంగా పర్యటించి అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారి నుండి 3,70,000 అపరాధ రుసుం విధించినారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల ఏఈ నాగూర్ షరీఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# హోరాహోరీగా కూనవరం రుద్రంకోట గోదావరి ఫెర్రీ వేలంపాట.

**వేలేరుపాడు ఏప్రిల్ 10 2026 జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

వెలేరుపాడు మండల ప్రజలు కూనవరం వెళ్ళుటకు అత్యంత సమీపంగా ఉన్నటువంటి గోదావరి నదిని దాటుటకు నిత్యం పడవల మీద ప్రయాణం చేస్తూ ఉంటారు. అట్టి పడవలను నిర్వహించుటకు నడుపుకొనుటకు ప్రతి సంవత్సరం వేలంపాట నిర్వహిస్తారు ఈ క్రమంలో పోలవరం జిల్లా, కూనవరం పంచాయతీ కార్యాలయంలో గోదావరి నది ఒడ్డున పడవ పెరి వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటను దక్కించుకోవడం కోసం చాలా మంది పోటీపడ్డారు. హోరా హోరీగా వేలంపాట నిర్వహించిన తరువాత తుదకు హెచ్చు ధర 89 లక్షల 30 వేలకు, 2026-27 సంవత్సరానికి గాను, వెలేరుపాడు మండలం రామవరం పంచాయతీ తెలపల్లి గ్రామస్తురాలు కరటం రాజమ్మ సొంతం చేసుకున్నారు. గత సంవత్సరం ఇదే వేలంపాటను వీరబోయిన కోటేష్ 76 లక్షలకు దక్కించుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సుమారు 13 లక్షలు ఎక్కువగా పాట పాడుకోవడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram